క్లుప్తంగా

ఎమ్మెల్సీ ఓటరు స్లిప్పుల పంపిణీ



శాయంపేట : ఈనెల 27న జరుగనున్న వరంగల్, ఖమ్మం, నల్గొండ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల సందర్భంగా ఓటరుగా నమోదు చేసుకున్న పట్టభద్రులకు మండల కేంద్రంలో బీఎల్ఓ రత్నమాల శనివారం ఓటరు స్లిప్పులను పంపిణీ చేశారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో శాయంపేట మండలం నుంచి 1,897 మంది ఓటుహక్కు కలిగి ఉన్నారు. అందులో పురుషులు 1,260, మహిళలు 637 మంది ఉన్నారు. మండల కేంద్రంలోని ప్రభుత్వ బాలుర పాఠశాలలో పోలింగ్ కేంద్రాలను ఏర్పాటు చేయనున్నట్లు అధికారులు తెలిపారు.

ఆరోగ్యంపై దృష్టి సారించాలి

ఆత్మకూరు : ఆరోగ్యంపై ప్రతిఒక్కరూ ప్రత్యేక దృష్టి వహించాలని డాక్టర్ అయేషా అన్నారు. మండల కేంద్రంలోని గ్రామపంచాయతీలో శనివారం అజర ఆస్పత్రి ఆధ్వర్యంలో ఉచిత వైద్యశిబిరం నిర్వహించారు. గ్రామస్తులకు బీపీ, షుగర్, గుండె సంబంధిత పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. డాక్టర్ అయేషా మాట్లాడుతూ.. ప్రతిఒక్కరూ ఆరోగ్యకరమైన జీవన శైలిని అలవర్చుకోవాలన్నారు. నిర్వాహకులు గిరి, వినీల్ పాల్గొన్నారు.

అందుబాటులో జీలుగ విత్తనాలు

ఎల్కతుర్తి : మండల కేంద్రంలోని విశాల సహకార సంఘంలో జీలుగ విత్తనాలను అందుబాటులో ఉంచినట్లు ఏఓ రాజ్‌కుమార్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. జీలుగ విత్తనాలు అవసరమున్న రైతులు పట్టాపాస్ బుక్కు, ఆధార్‌కార్డు జిరాక్స్ కాపీలతో ఏఈఓను సంప్రదించాలని సూచించారు.

దోస్త్ హెల్ప్‌లైన్ సెంటర్ ప్రారంభం

పరకాల: డిగ్రీలో అడ్మిషన్ల కోసం పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఏర్పాటు చేసిన దోస్త్ హెల్ప్‌లైన్ సెంటర్‌ను శనివారం ప్రిన్సిపాల్ డాక్టర్ బి.సంతోశ్‌కుమార్ ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పరకాల పరిసర ప్రాంత విద్యార్థుల కోసం ఈ హెల్ప్‌లైన్ సెంటర్ ఏర్పాటు చేసినట్లు తెలిపారు. అడ్మిషన్లు కావాలనుకునే వారు దోస్త్ హెల్ప్‌లైన్ సెంటర్‌ను వినియోగించుకోవాలని కోరారు. పరకాల ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో బీఎస్సీ (ఎంపీసీ, ఎంపీసీఎస్), బీజెడ్సీ, బీఎస్సీ(డెయిరీ), బీకామ్ కంప్యూటర్స్ కోర్సులు అందుబాటులో ఉన్నట్లు తెలిపారు. ఏమైనా సందేహాలుంటే దోస్త్ కో–ఆర్డినేటర్ ఎం.రవికుమార్ (సెల్ 99332073, 9573956412) ను సంప్రదించాలని సూచించారు.

ప్రెస్ క్లబ్ సభ్యులకు త్వరలో క్రీడలు

నయీంనగర్: గ్రేటర్ వరంగల్ ప్రెస్ క్లబ్ సాధారణ సభ్యులకు త్వరలో క్రీడలు నిర్వహించాలని ప్రెస్ క్లబ్ కమిటీ నిర్ణయించినట్లు అధ్యక్షుడు వేముల నాగరాజు తెలిపారు. శనివారం నిర్వహించిన ఈసీ సమావేశంలో కమిటీ పలు నిర్ణయాలు తీసుకున్నట్లు వివరించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రజాస్వామ్యబద్ధంగా ఎన్నికైన కమిటీపై పదేపదే దుష్ప్రచారం చేసే సభ్యులపై కఠినంగా వ్యవహరించాలని, నిబంధనలు పాటించని సభ్యుల సభ్యత్వాన్ని తొలగించాలని నిర్ణయించినట్లు చెప్పారు. గత కమిటీలో క్లబ్ ఆర్థిక లావాదేవీల్లో అవకతవకలకు పాల్పడ్డారనే అభియోగాలు ఎదుర్కొంటున్న అధ్యక్ష, కార్యదర్శుల ప్రాథమిక సభ్యత్వాలను రద్దు చేస్తూ తీర్మానించినట్లు వివరించారు. సభ్యుల సలహాలు, సూచనలు, ఫిర్యాదులు తీసుకోడానికి క్లబ్ ఆవరణలో ప్రత్యేక బాక్స్ ఏర్పాటు చేసి, వాటిపై ప్రతి వారం సమీక్ష చేయాలని నిర్ణయం తీసుకున్నట్లు తెలిపారు. సమావేశంలో ప్రధాన కార్యదర్శి బొల్లారపు సదయ్య, కోశాధికారి బొళ్ల అమర్, ఉపాధ్యక్షులు, జాయింట్ సెక్రటరీలు, ఈసీ మెంబర్లు పాల్గొన్నారు.

మురళీకృష్ణకు సన్మానం



కాజీపేట రూరల్: కాజీపేట పట్టణానికి చెందిన కొత్త మురళీకృష్ణ రైల్వే ఎంప్లాయీస్ సంఘ్ సికింద్రాబాద్ డివిజన్ ప్రెసిడెంట్‌గా ఎన్నికైనట్లు సంఘ్ ఈఎల్ఎస్ బ్రాంచీ చైర్మన్ బి.మాధవరావు శనివారం తెలిపారు. ఈమేరకు హనుమకొండ ప్రజాభవన్‌లో మురళీకృష్ణను పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి, తదితరులు సన్మానించారు. కార్యక్రమంలో కాంగ్రెస్ జిల్లా నాయకులు ఎండీ.అంకూస్, గుంటి కుమారస్వామి, రైల్వే సంఘ్ నాయకులు సాధినేని వెంకటనారాయణ పాల్గొన్నారు.

మహాత్మా మన్నించు..!

- ధ్వంసమైన గాంధీ విగ్రహం
- పునాదిరాయి పడని జంక్షన్
- శిలాఫలకంతోనే సరి
- పట్టించుకోని పాలకులు

పరకాల : మహనీయుల విగ్రహాలను నేటి పాలకులు చిన్నచూపు చూస్తున్నారనే ఆరోపణలు పట్టణంలో బహిరంగంగానే వినిపిస్తోన్నాయి. జయంతిలు, వర్ధంతుల్లో మహనీయులు అందించిన సేవలను కొనియాడుతూ అక్కడితోనే సరిపెడుతున్నారని, విగ్రహాలు ధ్వంసమై రోడ్ల వెంబడి వెక్కిరిస్తుంటే అధికారులకు, పాలకులకు కనిపించడం లేదా అని ప్రశ్నిస్తున్నారు. అహింసా సిద్ధాంతంతో దేశ ప్రజలకు స్వేచ్ఛా, స్వాతంత్ర్యం కోసం ప్రాణ త్యాగం చేసిన మహాత్మా గాంధీ విగ్రహాన్ని విదేశాల్లో సైతం ఏర్పాటు చేసి ఆదర్శప్రాయుడిగా కొలుస్తారు. కానీ పట్టణంలోని గాంధీ విగ్రహం ధ్వంసమై రోడ్డు పక్కన పడిఉన్నా అధికారులు, పాలకులు పట్టించుకోకపోవడంపై పలు విమర్శలు వస్తున్నాయి.



గాంధీ జంక్షన్‌కు భూమిపూజ చేస్తున్న మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి (ఫైల్)



ధ్వంసమైన గాంధీ విగ్రహం

రోడ్డు విస్తరణ పనుల్లో విగ్రహాల తొలగింపు

ఎన్‌హెచ్ 353 రోడ్డు వెడల్పు పనుల కోసం అంబేడ్కర్ సెంటర్ సమీపంలో ఉన్న మహాత్మా గాంధీ, సుభాష్ చంద్రబోస్ విగ్రహాలను తొలగించిన కాంట్రాక్టర్ రాజీపేట ప్రాథమిక పాఠశాల ముందు నిర్లక్ష్యంగా పడేశాడు. అప్పటికే గాంధీ విగ్రహం చేయితో పాటు మరో చేతిలోని పుస్తకం ధ్వంసమైంది. విగ్రహాల ఎదుటే పురపాలక సిబ్బంది కొంత కాలంగా చెత్తా, చెదారం పడేయడంతో స్థానికులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ధ్వంసమైన మహాత్మా గాంధీ విగ్రహానికి మరమ్మతులు చేయించకపోవడంతో పలు విమర్శలు వస్తున్నాయి. అదే విధంగా గాంధీ జంక్షన్‌కు అప్పటి మ్మెల్యే చల్లా ధర్మారెడ్డి శంకుస్థాపన చేశారు. అప్పటి నుంచి జంక్షన్ అభివృద్ధికి పునాదిరాయి వేయకపోవడంతో విమర్శలకు తావిస్తుంది. ఇప్పటికైనా పాలకులు పట్టించుకుని విగ్రహాల రక్షణకు చర్యలు తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

గాంధీ జంక్షన్‌గా మార్చాలి



మహనీయుడు గాంధీ విగ్రహాన్ని పరకాల మార్కెట్ చౌరస్తాలో ఏర్పాటు చేసి జంక్షన్ ఏర్పాటు చేయాలి. గాంధీ విగ్రహం ధ్వంసమై ఏడాది దాటుతున్నా పట్టించుకునేవారే కరువయ్యారు. మహనీయుల విగ్రహాలకు జయంతి, వర్ధంతి సమయాల్లో జేజేలు కొట్టడంతోనే సరిపెడుతున్నారు. విగ్రహాలకు రక్షణ కల్పించాల్సిన బాధ్యత నేటి పాలకులపై ఉంది. గాంధీ జయంతికి ముందే విగ్రహాలను ఏర్పాటు చేయాలి.

– బండారి దేవేందర్, పరకాల

పారిశుద్ధ్య పనులు నిరంతరం చేపట్టాలి

- జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీరమాకాంత్



సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిర్వహణను పరిశీలిస్తున్న డీపీఓ

కమలాపూర్ : గ్రామాల్లో పారిశుద్ధ్య పనులు నిరంతరం చేపడుతూ చెత్తా, చెదారం తొలగించి గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని జిల్లా పంచాయతీ అధికారి లక్ష్మీరమాకాంత్ సూచించారు. కమలాపూర్ మండలంలోని కన్నూరు, ఉప్పులపల్లి గ్రామాలను శనివారం పరిశీలించారు. ఈ సందర్భంగా సెగ్రిగేషన్‌షెడ్లల్లో నిర్వహిస్తున్న సాలిడ్ వేస్ట్ మేనేజ్‌మెంట్ నిర్వహణను పరిశీలించారు. అనంతరం పారిశుద్ధ్య, నర్సరీల నిర్వహణను పరిశీలించి సిబ్బందికి పలు సూచనలు చేశారు. వర్షాకాలంలో సీజనల్ వ్యాధులు వ్యాప్తించే అవకాశాలు ఉన్నందున పారిశుధ్య నిర్వహణ పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. వర్షాకాలం దృష్ట్యా పారిశుద్ధ్య నిర్వహణలో ప్రత్యేక దృష్టి సారించాలని అన్నారు. ఈ కార్యక్రమంలో జిల్లా స్వచ్ఛాభారత్ మిషన్ ప్రతినిధులు సంపత్‌కుమార్, ప్రవీణ్, సౌమ్య, సిబ్బంది పాల్గొన్నారు.

నేటినుంచి రేణుకాఎల్లమ్మ బోనాలు



బోనాల ఉత్సవాలకు ముస్తాబైన రేణుకాఎల్లమ్మ దేవాలయం

కమలాపూర్ : నేటి నుంచి 21వ తేదీ వరకు గీత పారిశ్రామిక సహకార సంఘం ఆధ్వర్యంలో మండల కేంద్రంలోని రేణుకాఎల్లమ్మ బోనాల ఉత్సవాలు నిర్వహించనున్నట్లు ఆ సంఘం అధ్యక్షుడు జేరిపోతుల శ్రీనివాస్‌గౌడ్ తెలిపారు. శనివారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడారు. ఆదివారం ఉదయం పోచమ్మ తల్లికి బోనాలు సమర్పిస్తామని, 20న జోగు తిరుగుతామని, 21 సాయంత్రం కమలాపూర్ పనగట్ల నుంచి డప్పుచప్పుళ్ల నడుమ ఇంటికో బోనం చొప్పున రేణుకాఎల్లమ్మ బోనాలతో ఎల్లమ్మ దేవాలయానికి ఊరేగింపుగా తరలివెళ్లి ఎల్లమ్మ తల్లికి బోనాలు, నైవేద్యం సమర్పిస్తామని తెలిపారు. రేణుకా ఎల్లమ్మ బోనాల ఉత్సవాల్లో గౌడ కులస్తులు, ప్రముఖులు, గ్రామస్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. గీతపారిశ్రామిక సహకార సంఘం ఉపాధ్యక్షుడు పబ్బు కొమురయ్యగౌడ్, కోశాధికారి బాలసాని రమేశ్‌గౌడ్, డైరెక్టర్లు తోడేటి సదానందం గౌడ్, జక్కు రాజుగౌడ్, పరకాల వీరగౌడ్, దొనికెల కుమారస్వామిగౌడ్, పబ్బు రాజుగౌడ్, మేడిపల్లి రాములుగౌడ్, కారోబార్ పెరుమాండ్ల గోపాల్‌గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

‘అమ్మఆదర్శ’ పనులను పూర్తి చేయాలి



అమ్మ ఆదర్శ పనులను పరిశీలిస్తున్న ఎంపీడీఓ

కమలాపూర్ : అమ్మ ఆదర్శ పాఠశాలల్లో చేపట్టిన పనులను ఈనెల 20లోపు పూర్తి చేయాలని ఎంపీడీఓ గుండె బాబు ఆదేశించారు. మండలంలోని అమ్మ ఆదర్శ పాఠశాలలను శనివారం సందర్శించి ఆయా పాఠశాలల్లో చేపట్టిన అభివృద్ధి పనులను పరిశీలించారు. ఆయన మాట్లాడుతూ.. మండలంలోని 21 పాఠశాలలను అమ్మ ఆదర్శ పాఠశాలలుగా ఎంపిక చేశారని, ఆయా పాఠశాలల్లో తాగునీటి వసతి, మరుగుదొడ్లు, విద్యుత్, పాఠశాలల మరమ్మతు పనులు, మౌలిక సదుపాయాల కల్పన వంటి పనులు చేపట్టినట్లు తెలిపారు. ఆయా పనులను పాఠశాలలు పునఃప్రారంభం కాకముందే సకాలంలో పూర్తి చేయాలని సంబంధిత హెచ్‌ఎంలు, వీఓ అధ్యక్షులకు సూచించారు.

మహిళ అదృశ్యం



ధర్మసాగర్ : మండలంలోని ఉనికిచర్ల గ్రామానికి చెందిన ఓ మహిళ అదృశ్యమైనట్లు ఆమె కుటుంబ సభ్యులు శనివారం పోలీస్ స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు సీఐ మహేందర్ శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. సీఐ తెలిపిన వివరాల ప్రకారం.. ఉనికిచర్ల గ్రామానికి చెందిన తోట సుమలత శుక్రవారం ఉదయం 5.30 గంటలకు ఇంటి నుంచి వెళ్లి తిరిగిరాలేదని తెలిపారు. ఎరుపు రంగు, కోల ముఖం కలిగి ఉటుందని, నషంరంగు చీర, జాకెట్ ధరించి ఉంటుందని ఆచూకీ తెలిసిన వారు 8712685127, 8712584511, 8712685010 ఫోన్ నంబర్లకు సమాచారం ఇవ్వాలని కోరారు.

కమ్యూనిస్ట్ అమరజీవి రామ సురేందర్



వర్ధంతి సభలో మాట్లాడుతున్న రంగయ్య

కాశిబుగ్గ: చివరి శ్వాస వరకు కమ్యూనిస్ట్‌గా ప్రజా పోరాటాలు చేసిన అమరజీవి కామ్రేడ్ రామ సురేందర్ అని సీపీఎం జిల్లా కార్యదర్శి సీహెచ్.రంగయ్య కొనియాడారు. ఏసీరెడ్డినగర్‌లోని పార్టీ కార్యాలయంలో రామ సురేందర్ వర్ధంతిని శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా రామ సురేందర్ చిత్రపటానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. అనంతరం సీపీఎం జిల్లా కార్యదర్శి రంగయ్య మాట్లాడుతూ రామ సురేందర్ ఎంతో మంది పేద వాళ్లకు శివనగర్‌లో గుడిసెలు వేయించి నివాసం కల్పించారని గుర్తుచేశారు. ప్రజాప్రతినిధిగా తనకు వచ్చిన నిధులను అభివృద్ధి కార్యక్రమాలకు ఉపయోగించారని చెప్పారు. అలాంటి మంచి మనిషి రామ సురేందర్‌ను ఓర్వలేని కొన్ని దుష్టశక్తులు పొట్టపెట్టుకున్నాయని ఆందోళన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శివర్గ సభ్యులు నలిగంటి రత్నమాల, దుర్గయ్య, భవాని, లక్ష్మి, రాధ, సదానందం, అనసూయ, ప్రశాంత్ పాల్గొన్నారు.

అంతర్జాతీయ టార్గెట్‌బాల్ పోటీలకు ఎంపిక



దామెర : మండలంలోని ఒగులాపూర్ గ్రామశివారులో గల శ్రీహర్ష పాఠశాలకు చెందిన 9వ తరగతి విద్యార్థి తూర్పాటి యోగేశ్వర్ అంతర్జాతీయ టార్గెట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాల డైరెక్టర్లు వెంకటరాజు, శివానంద్ శుక్రవారం తెలిపారు. గత నెలలో మహారాష్ట్రలో జరిగిన జాతీయస్థాయి టార్గెట్‌బాల్ సబ్ జూనియర్ స్థాయిలో ప్రతిభ కనబర్చి అంతర్జాతీయ స్థాయికి ఎంపికైనట్లు తెలిపారు. జులై 8 నుంచి 11వరకు నేపాల్ దేశంలోని ఖాట్మాండ్‌లో జరుగనున్న పోటీల్లో యోగేశ్వర్ పాల్గొననున్నట్లు తెలిపారు. పాఠశాల డైరెక్టర్లు వెంకటరాజు, శివానంద్, కోచ్ రమేశ్, ఉపాధ్యాయులు అభినందించి శాలువాతో సన్మానించారు.

బ్రహ్మోత్సవాలు ప్రారంభం

ఆత్మకూరు : మండల కేంద్రంలోని వేణుగోపాలస్వామి ఆలయంలో రుక్మిణీ సత్యభామసమేత వేణుగోపాలస్వామి బ్రహ్మోత్సవాలు శనివారం వైభవంగా ప్రారంభమయ్యాయి.

వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాలు



హోమం నిర్వహిస్తున్న విశ్వబ్రాహ్మణులు



కరపత్రాన్ని విడుదల చేస్తున్న చైర్మన్

శాయంపేట : మండల కేంద్రంలోని విశ్వబ్రాహ్మణ కమ్యూనిటీ భవనంలో శనివారం పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి ఆరాధన ఉత్సవాన్ని విశ్వబ్రాహ్మణులు ఘనంగా నిర్వహించారు. పురోహితుడు శ్రావణ్ వేదమంత్రోచ్చరణల నడుమ గణపతిపూజ, నవగ్రహపూజ, హోమాన్ని నిర్వహించారు. అనంతరం మహాఅన్నదానం చేపట్టారు. ప్రత్యేకంగా అలంకరించిన వాహనంపై వీరబ్రహ్మేంద్రస్వామి చిత్రపటాన్ని ప్రతిష్ఠించి శోభాయాత్ర నిర్వహించగా మహిళలు మంగళహారతులతో స్వాగతం పలికారు. ఈ కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంక్షేమ సంఘం మండల అధ్యక్షుడు నలేంద్ర రవీంద్రచారి, గ్రామ అధ్యక్షుడు ఉప్పునూతుల ప్రసాద్, ఉపాధ్యక్షుడు బోల్లోజు ఓంకార్, కోశాధికారి ఉప్పునూతుల అశోక్, సహాయ కార్యదర్శి గూటోజు రవీంద్రచారి, నాయకులు రాంగోపాల్, కృష్ణమూర్తి, వీరేశం, భద్రయ్య, రమేశ్, వీరనర్సయ్య, తింగమూర్తి, పరిపూర్ణచారి తదితరులు పాల్గొన్నారు.

21న తిరుకల్యాణోత్సవం

మండల కేంద్రంలోని మత్స్యగిరిస్వామి తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలు ఈనెల 21 నుంచి 25వ తేదీ వరకు నిర్వహించనున్నట్లు ఆలయ కమిటీ చైర్మన్ సామల భిక్షపతి తెలిపారు. మత్స్యగిరిస్వామి ఆలయ ప్రాగణంలో తిరుకల్యాణ బ్రహ్మోత్సవాల కరపత్రాలను శనివారం ఆవిష్కరించారు. 21న అధ్యాయనోత్సవం, తొళ్లకం ప్రారంభం, పుట్టబంగారుసేవా, ధ్వజారోహణం, గరుడముద్ద, 22న మత్స్యగిరిస్వామి కల్యాణోత్సవం, మధ్యాహ్నం మహాఅన్నదానం, 23న పూర్ణాహుతి, సాయంత్రం గజవాహనం సేవ (గుట్ట మీదకు పోవుట), 24న రథోత్సవం, అలుకతీరుట, సాంస్కృతిక కార్యక్రమాలు, 25న చక్రవర్తి, నాకబలి(నాగవల్లి), పండిత సన్మానంతో తిరుకల్యాణ బ్రహ్మోత్సవాలు ముగుస్తాయని తెలిపారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని కోరారు. ఆలయ ప్రధాన అర్చకుడు ఆరుట్ల కృష్ణమాచార్యులు, గ్రామ పెద్దలు జిన్నా ప్రతాప్‌సేనారెడ్డి, బొల్లోజు కృష్ణమూర్తి. బత్తుల రమేశ్ పాల్గొన్నారు.

వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణం

నడికూడ : మండల కేంద్రంలో శనివారం వైశాఖమాసం దశమి రోజున పోతులూరి వీరబ్రహ్మేంద్రస్వామి కల్యాణ మహోత్సవాన్ని విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో నిర్వహించారు. అనంతరం స్వామివారి రథాన్ని మండల కేంద్రంలోని వీధుల్లో శోభాయాత్ర నిర్వహించారు. ఈ కార్యక్రమంలో కడివెండి ప్రశాంత్ చారి, బండ్లోజు రమేశ్‌చారి, నరేందర్ చారి, బెజ్జంకి వెంకటయ్యచారి, రాజు, రంగయ్య, సుదర్శన్, భిక్షపతి, కృష్ణమూర్తి, సాంబయ్య, ప్రభాకర్, రవీందర్, సత్యం, రమణతో పాటు భక్తులు పాల్గొన్నారు.

మైసమ్మతల్లి బోనాలు

మడికొండ: మడికొండలో గౌడ సంఘం ఆధ్వర్యంలో మైసమ్మతల్లి బోనాలను శనివారం నిర్వహించారు. డప్పుసప్పుళ్ల మధ్య మహిళలు, పిల్లాపాపలతో కలిసి బోనాలతో మైసమ్మ తల్లి ఆలయానికి తరలివెళ్లారు. అమ్మవారికి రాత్రి బోనాలు సమర్పించారు. ఆదివారం ఉదయం యాటపోతులతో అమ్మవారికి మొక్కులు సమర్పించనున్నట్లు సంఘం పెద్దలు తెలిపారు. గౌడ సంఘం అధ్యక్షుడు బుర్ర రాజ్‌కుమార్, ఉపాధ్యక్షుడు మాచర్ల రాజు, డైరెక్టర్లు మునిగాల సదానందం, బుర్ర సతీష్, బైరి రాజు, మొడెం సతీష్, బొల్లికొండ సంపత్, సంఘం సభ్యులు తండ శంకర్, బుర్ర శ్రీధర్ పాల్గొన్నారు.

పిల్లల్లో మానవీయ విలువలను పెంపొందించాలి



సర్టిఫికెట్లతో చిన్నారులు, నిర్వాహకులు

హన్మకొండ చౌరస్తా: ఈర్ష్యా, ద్వేషాలు దరిచేరకుండా పిల్లల్లో మానవత్వ లక్షణాలను పెంపొందించాలని తల్లిదండ్రులకు వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీ అధ్యక్షుడు, కాకతీయ యూనివర్సిటీ ప్రొఫెసర్ బానోతు సురేష్‌లాల్ సూచించారు. సాగంటీస్ ఆర్ట్స్ అకాడమీ, వరల్డ్ పీస్ ఫెస్టివల్ సొసైటీల సంయుక్త ఆధ్వర్యంలో హనుమకొండ పబ్లిక్ గార్డెన్‌లో విద్యార్థులకు శనివారం డ్రాయింగ్ పోటీలు నిర్వహించారు. ఈ పోటీలకు ముఖ్యఅతిథిగా ప్రొఫెసర్ సురేష్‌లాల్ హాజరై మాట్లాడారు. చిత్రకళతో పిల్లల్లో నేర్చుకోవాలన్న తపన, పట్టుదల, క్రమశిక్షణ అలవడుతుందని వివరించారు. సర్టిఫికెట్లు అందించారు.

వాసవీ కన్యకాపరమేశ్వరి జయంతి



అవార్డులు ప్రదానం చేస్తున్న నిర్వాహకులు

వరంగల్: ములుగురోడ్డు సమీపంలోని వాసవీమాత దేవాలయంలో ఆర్యవైశ్యుల కులదైవం వాసవి కన్యకా పరమేశ్వరి అమ్మవారి జయంతి ఉత్సవాలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఉదయం 6గంటలకు అమ్మవారికి 108 కలశాలతో అభిషేకం నిర్వహించారు. అనంతరం మహిళలు లలితా సహస్ర పారాయణం, కుంకుమ పూజలు చేశారు. ఉత్సవాల్లో భాగంగా పట్టణ ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు మాజీ మేయర్ గుండా ప్రకాష్‌రావు ఆధ్వర్యంలో పెనుగొండ శ్రీవాసవి మాత దర్శనానికి వెళ్లి వచ్చిన 1500 మందికి వాసవి రత్న అవార్డుతో సన్మానించారు. అనంతరం భక్తులకు అన్నప్రసాద వితరణ చేశారు. కార్యక్రమంలో రాష్ట్ర ప్రధాన కార్యదర్శి తోనుపునూరి వీరన్న, దేవాలయ చైర్మన్ తాటికొండ సత్యనారాయణ, వాసవి మాత దర్శన్ ప్రోగ్రాం కన్వీనర్లు మల్యాల వీరమల్లయ్య, అంచూరి శ్రీనివాస్, గన్ను సంపత్ కుమార్, రమణయ్య, గాదె వాసుదేవ్, బోనగిరి రాజన్న, మహిళలు లావణ్య, ప్రవీణ, రమాదేవి, శ్రీలత, మంజుల, మౌనిక, పూజ పాల్గొన్నారు.

ఆధ్యాత్మిక చింతనతో మానసిక ప్రశాంతత



పూజలు చేస్తున్న భక్తులు

హసన్‌పర్తి: ఆధ్యాత్మిక చింతన ద్వారా మానసిక ప్రశాంతత చేకూరుతుందని కార్పొరేటర్ గురుమూర్తి శివకుమార్ అన్నారు. హసన్‌పర్తి మండల కేంద్రంలోని బ్రహ్మంగారి ఆలయంలో విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఆరాధన మహోత్సవాలను శనివారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో కార్పొరేటర్ శివకుమార్ ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో విశ్వబ్రాహ్మణ సంఘం అధ్యక్షుడు పొన్నాజు రాజు, బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యుడు మారెపల్లి రాంచంద్రారెడ్డి, మాజీ ఎంపీటీసీ పిట్టల కుమారస్వామి, మార్కెట్ కమిటీ మాజీ డైరెక్టర్ చకిలం రాజేశ్వర్‌రావు, రైల్వే బోర్డు సభ్యులు మేకల హరిశంకర్, దాసరి రాజు, శ్రీకాంత్, విశ్వబ్రాహ్మణ సంఘం సభ్యులు రవీంద్రాచారి, డాక్టర్ చారి, శేఖర్ పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోళ్లలో రాష్ట్ర ప్రభుత్వం విఫలం



కమలాపూర్ : ధాన్యాన్ని పరిశీలిస్తున్న నాయకులు



ఎల్కతుర్తి : కొత్తకొండలో..



ఎల్కతుర్తి : దామెరలో

కమలాపూర్ : ధాన్యం కొనుగోలు చేయడంలో రాష్ట్ర ప్రభుత్వం పూర్తిగా విఫలమైందని బీజేపీ మండల అధ్యక్షుడు కట్కూరి అశోక్‌రెడ్డి ఆరోపించారు. మండలంలోని పలు గ్రామాల్లో ఏర్పాటు చేసిన ధాన్యం కొనుగోలు కేంద్రాలను పార్టీ శ్రేణులతో కలిసి శనివారం పరిశీలించారు. కొనుగోలు కేంద్రాల్లో రైతులు ఎదుర్కొంటున్న ఇబ్బందులను అడిగి తెలుసుకున్నారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. కొనుగోలు కేంద్రాలు ప్రారంభించి నెల రోజులు దాటినా 30 శాతం ధాన్యం మాత్రమే కొనుగోలు చేశారని ఆరోపించారు. ఇటీవల కురుస్తున్న అకాల వర్షాలకు వరి, మొక్కజొన్న పంటలు కళ్లాల్లో, కొనుగోలు కేంద్రాల్లో తడిసి మొలకలు వస్తున్నాయని అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తేమ పేరిట ధాన్యం కొనుగోలు చేయకుండా కాలయాపన చేస్తోందని, దీంతో రైతులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారన్నారు. గత ప్రభుత్వంలో కేసీఆర్ సాకులు చెప్పి రైతులకు ఫసల్ బీమా అందకుండా చేశారని, ప్రస్తుత ప్రభుత్వం రైతులకు ఫసల్ బీమా అందేలా చూడాలని కోరారు. పంట నష్టపోయిన రైతులకు ఎకరాకు రూ.30 వేలు చొప్పున నష్ట పరిహారం చెల్లించాలని, అకాల వర్షాలకు తడిసి మొలకలు వచ్చిన ధాన్యాన్ని కూడా చివరి గింజ వరకు కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. జిల్లా అధికార ప్రతినిధి తుమ్మ శోభన్‌బాబు, ఓబీసీ మోర్చా జిల్లా ఉపాధ్యక్షుడు కనుకుంట్ల అరవింద్, మాజీ సర్పంచ్ పబ్బు రమేశ్, నాయకులు మేడిపెల్లి రాజు, నరిగె ఓదెలు, శనిగరపు తిరుపతి, ఇనుగాల పాల్గొన్నారు.

ఎల్కతుర్తిలో..

ఎల్కతుర్తి : భీమదేవరపల్లి, ఎల్కతుర్తి మండలాల్లో కురిసిన అకాల వర్షానికి దెబ్బతిన్న పంటలకు ప్రభుత్వం వెంటనే నష్టపరిహారం చెల్లించి రైతులను ఆదుకోవాలని బీజేపీ మండల అధ్యక్షుడు పైడిపెల్లి పృథ్విరాజ్ డిమాండ్ చేశారు. దామెర, కొత్తకొండలో అకాల వర్షంతో పంట నష్టపోయిన రైతులను శనివారం పరామర్శించారు. అకాల వర్షాలతో రైతులు పండించిన ధాన్యం తడిసి ముద్దయిందన్నారు. ప్రభుత్వం ఆంక్షలు లేకుండా కొనుగోలు ఆయన డిమాండ్ చేశారు.

‘సఖి’ సేవలపై అవగాహన



కాజీపేట రూరల్: సఖి వన్‌స్టాప్ సెంటర్ సేవలను బాధిత మహిళలు, బాలికలు వినియోగించుకోవాలని సఖి సెంటర్ కేర్ వర్కర్ హరిత సూచించారు. కాజీపేట దర్గాలో సర్వోదయ యూత్ ఆర్గనైజేషన్, మహిళా అభివృద్ధి శిశు సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో సఖి సేవల గురించి మహిళలకు శనివారం అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా హరిత మాట్లాడుతూ బాధితులకు కౌన్సెలింగ్, వైద్య, న్యాయ, పోలీస్ సహాయం, తాత్కాలిక వసతి సేవలను సఖి సెంటర్ కలిపిస్తోందని వివరించారు. సమస్య ఎదురైతే బాధిత మహిళలు 181 టోల్‌ఫ్రీ నంబర్‌కు కాల్ చేసి తక్షణ రక్షణ పొందాలని తెలిపారు. కార్యక్రమంలో వీఓ, ఎస్‌హెచ్‌జీ గ్రూప్ సభ్యులు పాల్గొన్నారు.